విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



చిన్నారుల భవిష్యత్తుకు అండగా కోవూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి బుచ్చినగర పంచాయతీలోని 19వ వార్డులో పర్యటిస్తుండగా కొన్ని కుటుంబాల్లో కొంతమంది తల్లిని కొంతమంది తండ్రిని కోల్పోయిన పిల్లలకు చూసి వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారి భవిష్యత్తుకు బాట వేయాలని ఆలోచనతోవవ్వేరు 19వ వార్డుకి చెందిన ఆర్.శ్యామల కు రూ.20 వేలు, ఆర్.అభిరామ్ కు రూ.20 వేలు, నాగ చైతన్య కు రూ.20 వేలు, నాగ ప్రసన్న కు రూ.20 మొత్తం రూ.80,000 వేల రూపాయల తన తండ్రి స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చేంతవరకు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయించి 19వ వార్డు కౌన్సిలర్ కోటంరెడ్డి లలిత రెడ్డి , కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , బుచ్చి మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి సమక్షంలో ఆ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేసినారు.

ఏఎస్ పేటలో త్వరలో నూతన బ్యాంకు ప్రారంభం

సెంట్రల్ బ్యాంక్ సీఈవో శంకర్ బాబు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రముఖ యాత్ర స్థలమైన ఏఎస్ పేట మండల కేంద్రంలో సెప్టెంబర్ నెలలో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంకర్ బాబు తెలిపారు. బుధవారం ఆయన ఏఎస్పేట బ్రాంచ్ లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. లాకరు గది, స్ట్రాంగ్ రూమ్, మేనేజర్ రూమ్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ పరిధిలో ఇటీవల మంజూరైన బ్రాంచీలలో మొదటగా ఏఎస్పేట బ్రాంచ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. బ్యాంకులో పనులు పూర్తికా వచ్చాయని సెప్టెంబర్ నెలలో ప్రారంభిస్తామని తెలిపారు. తక్కువ రెంట్ తో లాకర్ల సౌకర్యం కల్పిస్తామన్నారు. నూతన బ్రాంచ్ మేనేజర్ గా అపాయింట్ అయిన సుబ్బారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాంచి పరిధిలోని గ్రామాల్లో రైతులకు ప్రజలకు తమ బ్రాంచ్ సేవల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రైతులకు విరివిగా పంట రుణాలు అందజేస్తామన్నారు. రైతులు తమ బ్యాంకులో అకౌంట్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి, ఆ సొసైటీ కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించిన నగర ఎమ్మెల్యే

అనిల్‌ను గజమాలతో సన్మానించిన వాకర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక గాంధీ బొమ్మ కూడలి వద్దనున్న స్వతంత్ర పార్కులో పునః నిర్మాణం కావించబడిన గౌతమ బుద్ధుని విగ్రహాన్ని, నగర ఎమ్మెల్యే పి.అనిల్ కుమార్ యాదవ్ అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎల్లవేళలా తాను ముందు ఉంటానని అన్నారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అరవ రాయప్ప మాట్లాడుతూ గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అలాగే పార్కులో బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, వాకర్స్ కు మనసు ప్రశాంతత లభిస్తుందని అభిప్రాయం అర్థం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, ఆ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెవి.రమణయ్య, ట్రెజరర్ నరాల పళణి , గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాచపాళెం రఘు, సంఘ్వి హేమరాజ్ జైన్, ఇంటర్ నేషనల్ వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి, యన్ బలరామ నాయుడు, శ్రీమన్నారాయణ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వేమిరెడ్డిని కలిసిన కొండ్లపూడి నాయి బ్రాహ్మణులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ పరిధిలోని కొండ్లపూడి పంచాయతీ నాయి బ్రాహ్మణ కాలనీకి చెందిన పలువురు కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా కాలనీలో తాము ఎదుర్కొంటున్న నీటి వసతి సమస్యపై వినతి పత్రం అందించారు. అనంతరం కాలనీ అధ్యక్షులు వీరరాఘవులు మాట్లాడుతూ.. కాలనీలో సుమారు 600 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. వీరిలో అనేకమంది ఇప్పటికే ఇక్కడ నివాసం ఉంటున్నారని చెప్పారు. అయితే స్థానికంగా మంచినీటి వసతి లేకపోవడంతో దాదాపు 5 కిలోమీటర్ల మేర వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సమీపంలోని టిడ్కో ఇళ్ల సమీపం నుంచి నీటి వసతి ఏర్పాటు చేస్తే మేలని ఎంపీగారికి విజ్ఞప్తి చేశారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎంపీగారు.. నగర కమిషనర్‌తో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్,ఎంపీటీసీ



విశాలాంధ్ర -పలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో వీధి దీపాలు మరమ్మతులకు గురికావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి,ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యులుగా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తమ లక్ష్యంగా సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి,ఎంపీటీసీ సభ్యులు చింతపూడి రవీంద్ర నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరిని,ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర ని ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు అనుమోలు సుబ్బారావు, రాములు విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్స్‌ల దీక్షకు సంఘీభావం తెలిపిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న డాక్యుమెంట్ రైటర్స్, వెండర్స్ యొక్క దీక్ష శిబిరాన్ని బుధవారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ లక్షలాదిమంది జీవితాలతో ఆటలాడుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చివరి దశలో ఉన్నారని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తమ వృత్తికి ఎటువంటి ఆటకం కలగకుండా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. తమ పోరాటానికి అవసరమైన సహాయ సహకారాలు అందించి, వారికి సంఘీభావం తెలుపుతూ, అండగా ఉంటానని ఈ సందర్భంగా భరోసా కల్పించారు.

ప్రైడ్ ఇండియా నేషనల్ నంది అవార్డు అందుకున్న రాచపాలెం రఘు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : ప్రైడ్ ఇండియా నేషనల్ నంది అవార్డును రఘుకు అందజేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శిఖరం ఆర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూఢిల్లీలోని ఆంధ్ర, తెలంగాణ భవన్లో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా అవార్డును అందజేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నెల్లూరుకు చెందిన రత్నమ్మ చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు నెల్లూరు జిల్లాలో 29 సంవత్సరాలు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ అవార్డు బహూకరించడం జరిగిందని తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభ్యులు అఖిలేష్ త్రిపాఠి చేతుల మీదుగా ప్రైడ్ ఇండియా నేషనల్ నంది అవార్డును అందజేశారని తెలిపారు. ఆదాయ పన్ను శాఖ అడిషనల్ కమీషనర్ ఎ.వెంకటరావు, ఆదాయ పన్ను యూనియన్ లీడర్ డి.,నాగేశ్వరరావు, యువకళా వాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీ నారాయణ, రచయిత మురళీమోహన్ రాజు, శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ ఫౌండర్ గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన యం.కోర్ ప్రైవేట్ లిమిటెడ్,బెంగళూర్ సంస్థ ప్రాంగణ ఎంపికల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ సాఫ్ట్వేర్ పరిశ్రమ రంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఈ తరుణంలో ప్రకాశం విద్యార్థులు కోర్ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగవకాశాలు మెరుగు పరిచేందుకు ఆన్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కోర్ కంపెనీలలో మంచి జీతభత్యాలతో భవిష్యత్తులో ఉన్నత స్థాయిని చేరుకునేందుకు పుష్కల అవకాశాలు ఉన్నాయన్నారు. వాటికి తగినట్టుగా ప్రకాశం విద్యార్థులు యాజమాన్యం అందించే అవకాశాలను ఉపయోగించుకుంటారని విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రణాళికలు : మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రానున్న రోజుల్లో జిల్లా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు జిల్లాను అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పరిశ్రమల శాఖ, మత్స్య శాఖ, ఎస్.సి కార్పొరేషన్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, జిల్లా వెనుకబడిన తరగతులు, జిల్లా మైనారిటీ కార్పొరేషన్, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా అటవీ శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై చర్చించగా, పలువురు జడ్పిటిసి, ఎంపీపీ లు పలు సమస్యలను మంత్రి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావడం జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత చేరువ చేయడానికి, అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలోజగనన్న సురక్ష కార్యక్రమం ద్వారాసమస్యల పరిష్కార దిశగా ప్రగతి వైపుఅడుగులు వేయడం జరుగుచున్నదన్నారు. ఈసంధర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ 4అంశాలను సమావేశం ఆమోదం కొరకు ప్రవేశపెట్టం జరిగింది 46 మండలాల పరిషత్ కార్యాలయాల్లో జడ్పిటిసి సభ్యులకు ప్రత్యేకంగా ఒక గదినినిర్మించాలని,ఈవిద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులకు విజయదీపిక పుస్తకాన్ని పంపిణీ చేయాలని, నెల్లూరు నగరంలోని పాత జిల్లా పరిషత్ కార్యాలయాన్ని తొలగించి ఆ స్థలంలో కమర్షియల్ భవనాన్ని నిర్మించాలని, నూతన జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణంలో అతిథి గృహాన్ని నిర్మించాలని జిల్లా చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సర్వ సభ్య సమావేశంలో ప్రతిపాదించడం జరిగింది.చైర్ పర్సన్ ప్రతిపాదించిన 4 ప్రతిపాదనలను సర్వ సభ్యసమావేశం ఆమోదించింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ప్రతిపాదించిన ప్రతిపాదనలకు జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ సూచనలు చేస్తూ, పాత జిల్లా పరిషత్ కార్యాలయం వున్న స్థలం చాలా విలువైనదని, మంచి అర్కిటెక్చర్ ను నియమించుకొని ప్రణాళికాబద్ధంగా నిర్మాణం చేపట్టితే జిల్లా పరిషత్ కు ఆదాయ వనరులుగా వుంటుందని తెలిపారు, అలాగే మండల కేంద్రాల్లో పెట్రోలుబంకులకుమంచి డిమాండ్ వుందని,మండల పరిషత్ కార్యాలయాలఆవరణలో అవకాశం వుంటే పెట్రోలు బంకులకు స్థలం కేటాయిస్తే కూడా జిల్లా పరిషత్ కు ఆదాయ వనరులుగా వుంటుందని జిల్లా కలెక్టర్ సూచన చేశారు.మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో డ్వామా, డిఆర్డిఏ, పరిశ్రమల శాఖ, మత్స్య శాఖ, ఎస్సి కార్పొరేషన్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, జిల్లా వెనుకబడిన తరగతులు, జిల్లా మైనారిటీ కార్పొరేషన్, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా అటవీ శాఖ తదితర శాఖలకు సంబంధించి అనేక అంశాలపై జడ్పిటిసి, ఎంపిపి సభ్యులు పలు సమస్యలను ప్రస్తావించడం జరిగిందని, సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటినీ పరిషరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. అదే విధంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వారు సమావేశంలో ప్రతిపాదించిన అంశాలను ఆమోదిస్తూ, ఆ ప్రతిపాదనలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులందరూ సమర్థవంతంగా పనిచేస్తున్నందున అనేక రకాల సమస్యలు పరిష్కారం పొందుతున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో జిల్లాలో అనేక సంవత్సరాలుగా పెండింగ్లో వున్న చుక్కల భూముల సమస్య పరిష్కారం కావడంతో పాటు రైతులకు భూ యాజమాన్య హక్కు కల్గడంతో వారు ఎంతో సంతోషంగా వున్నారని మంత్రి వివరించారు. రానున్న రోజుల్లో మరింతగా జిల్లాను అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపేందుకు మరియు జిల్లా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధి, జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ యంహరి నారాయణన్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రోటోకాల్ విషయంలో ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను అధికారులు ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉదయగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి డయాలీస్ యూనిట్ మంజూరు కావడం జరిగిందని, త్వరలో యూనిట్ ను ఏర్పాటుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అజెండా అంశాలకు సంబంధించి సభ్యులు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు నోట్ చేసుకొని ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు ఆ వివరాలను సంబంధిత సభ్యులకు తెలియచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి బి.కోదండరామిరెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డ్వామా, డి.ఆర్.డి.ఏ పిడి లు వెంకట్రావు, సాంబశివా రెడ్డి, పరిశ్రమల శాఖ జి.ఎం. మత్స్య శాఖ జెడి నాగేశ్వర రావు, డి ఎఫ్.ఓ చంద్రశేఖర్ రావు, ఎస్.సి కార్పొరేషన్ ఈడి రమేష్, ఐటి డి ఏ పిఓ మందా రాణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నిర్మలదేవి, ఆర్.డబ్ల్యూ. ఎస్., విద్యుత్, సోమశిల ప్రాజెక్టు, రోడ్లు, భవనాల శాఖ ఎస్.ఈ లు శ్రీ రంగా వర ప్రసాద్, వెంకట సుబ్బయ్య, వెంకట రమణారెడ్డి,గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారిసుధాకర్ రాజు, హౌసింగ్ పిడి నాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య,సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి,వివిధశాఖలజిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ మాఫియాపై మండిపడ్డ రుద్రకోట గ్రామస్థులు

విశాలాంధ్ర - కావలి: గ్రావెల్ మాఫియాపై రూరల్ మండలం రుద్రకోట గ్రామస్థులు మండిపడ్డారు. బుధవారం స్థానిక పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గుంజి ప్రసన్న, తదితర గ్రామస్తులు మాట్లాడుతూ పల్లెపల్లెకి పసుపులేటి కార్యక్రమంలో భాగంగా పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ మా రుద్రకోట గ్రామానికి వచ్చారని, మా గ్రామస్థులు గ్రావెల్ గురించి పసుపులేటికి తెలియజేయడం జరిగిందన్నారు. రోజుకు వెయ్యి టిప్పర్లు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారని, ప్రశ్నించిన గ్రామస్థులపై అక్రమ కేసులు పెట్టారని తెలిపడం జరిగిందన్నారు. వీరి వేధింపులని తట్టుకోలేక ఊరు వదిలి యువత వెళ్ళిపోతుందని, ఈ విషయాన్ని పసుపులేటి కి చెప్పిన వెంటనే ఆయన గ్రావెల్ తవ్వే ప్రాంతాన్ని పరిశీలించారన్నారు. లోడ్ చేసేందుకు వెళ్తున్న టిప్పర్ ని పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పారని, మాకు అండగా ఉన్న నాయకుడి గురించి విమర్శించడం దుర్మార్గం అని అన్నారు. రాత్రికి రాత్రి ఇష్టప్రకారంగా తవ్వకాలు చేసేస్తున్నారని, గ్రావెల్ తవ్వకాలపై ఫిర్యాదు చేస్తే ఎమ్మెల్యే అనుచరులు నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని, ఈ వైసిపి నాయకులకి సిగ్గుందా అని అడుగుతున్నామన్నారు. గడప గడపకు తిరగడం కాదు, ఇక్కడ గ్రావెల్ మాఫియా ఆగడాలని పరిశీలించమని సుధాకర్ అడిగారని గుర్తు చేశారు. అది వదిలేసి ఈ బకాసురుడు అయిన ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కావలి చెరువులను కేజీఎఫ్ లా మార్చేశారన్నారు. 2014 ఎన్నికలకి ముందు ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎక్కడ ఉన్నారనేది వైసీపీ నేతలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. రాజకీయాల్లోకి రాకముందు సొంత నిధులతో నియోజకవర్గంలో మా నేత సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, బోర్లు, మంచినీటి ప్లాంట్ లు, పేదలకు చేయూత అందిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సొంత నిధులతో ఏమి చేశారో చెప్పాలన్నారు. గ్రావెల్ మాఫియాని పసుపులేటి టీమ్ ఎట్టిపరిస్థితుల్లో అడ్డుకుంటుందని, ఎమ్మెల్యే విమర్శలు చేయడం మాని, 24 గంటల్లో ఎప్పుడైనా రుద్రకోట చెరువుకు వెళదాం రండని సవాల్ విసిరారు.

హోరాహోరీగా విద్యార్థుల ఆటల పోటీలు

విశాలాంధ్ర - కావలి : విశ్వోదయ వ్యవస్థాపకుడు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి (డి.ఆర్) పేరు మీద విశ్వోదయ డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.ఆర్ క్రీడా దినోత్సవం 2023 సందర్భంగా బుధవారం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ గేమ్ లలో పోటీలు జరిగాయి. కావలి నియోజకవర్గ పరిధిలోని కావలి, బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాలకు చెందిన సుమారు 50 పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా, హెూరాహెూరీగా తలపడ్డారు. పోటీలు రసవత్తరంగా జరిగాయి. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ప్రిన్సిపాల్ ఇంచార్జి డాక్టర్ మాల్యాద్రి, వ్యాయామ అధ్యాపకుడు ప్రసాద్ రెడ్డి, పర్యవేక్షణలో నిర్వహించారు.

ఫలించిన జనసేన పోరాటం

విశాలాంధ్ర -లింగస ముద్రం: మండల కేంద్రం లింగసముద్రం లో ఉన్న పాత కొత్త చెరువులకు రాళ్లపాడు ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించాలని జనసేన గత కొంతకాలంగా చేస్తున్న పోరాటానికి ఫలితం లభించింది రాళ్ళ పాడు ప్రాజెక్ట్ నుంచి లింగ సముద్రం కొత్త చెరువు , పాతచెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు నీరు అందించాలని గత కొన్ని సంవత్సరాలుగా జన సేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు జరగడం ,స్థానిక ప్రాంత ప్రజలకు,రైతులకు తెలిసిన విషయమే అందులో బాగంగా జిల్లా ఉన్నత అధికారులు ఈ ఈ డి ఈ ఏ ఈలు సదరు విషయం పై పర్యవేక్షించారు.రాళ్లపాడు ప్రాజెక్ట్ అంతర భాగం లిఫ్ట్ ప్రాంతం నుంచి లింగ సముద్రం కొత్త చెరువు వరకు కొలతలు వేసి నీటి విడుదల ప్రాంతాన్ని గుర్తించడం జరిగింది.సదరు ఈ కార్యక్రమంలో సాగు నీరు సాధన జేఏసీ కన్వీనర్ జన సేన పార్టీ నాయకులు కొనిదెన. శ్రీనివాసులు రైతు నివేదికను ఉన్నత అధికారులకు నివేదికను వివరించడమైనది. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు అడపా.శ్రీనివాసులు బింకం.నాగేంద్ర రైతులు సజ్జల.మాలి, ఉప్పు.శ్రీను,బింకం సుబ్బయ్య,తమ్మిసెట్టి.సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ఓట్లు అడిగేందుకో, రాజకీయం చేసేందుకో రాలేదు

- పథకాలు రావని బెదిరిస్తే భయపడకండి
- మీకు ఏ కష్టమొచ్చినా నేను అండగా నిలుస్తా
- సమస్యలు తెలుసుకోవడానికి వస్తున్నానన్న పసుపులేటి

విశాలాంధ్ర - కావలి: తాను చేయడానికో, ఓట్లు అడగడానికో గ్రామాల్లో పర్యటించడం లేదని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ అన్నారు. పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమంలో భాగంగా కావలి రూరల్ మండలం అడవి లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం రాత్రి పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడారు. పసుపులేటి కార్యక్రమానికి గ్రామస్థులుహాజరైతే పథకాలు కట్ చేస్తామని పలువురు వాలంటీర్లు స్థానికులను బెదిరించినట్లుగా కొంతమంది పసుపులేటి సుధాకర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందిస్తూ తనకు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని, రాజకీయాలు మరో విధంగా చేసుకోవచ్చుని, కేవలం గ్రామంలో, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడం కోసమే తాను వస్తున్నానని చెప్పారు. పథకాలు కట్ చేస్తామంటే భయపడడం మంచిది కాదని ఏ ముఖ్యమంత్రి, ఏ ఎమ్మెల్యేలు శాశ్వతం కాదని చెప్పారు. ఏ గ్రామంలోకి వెళ్లిన ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ప్రజలు మండిపడుతున్నారని వెల్లడించారు. రుద్రకోటలో అక్రమంగా గ్రావెల్ తవ్వేసి గ్రామాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని చెప్పారు గ్రామంలో సమస్యలను తెలియపరిస్తే అన్ని విధాల కృషి చేస్తామని చెప్పడంతో, పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా సరే తన తలుపు తడితే తాను వారికోసం పోరాటానికైనా సిద్ధమని చెప్పారు. పథకాలు కట్ చేస్తామని కార్యక్రమాలకు వెళ్ళొద్దని ఎవరో భయపెడితే గ్రామస్తులు బెదరాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. మహిళలు పసుపులేటి కి హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. స్థానిక యువత తామంతా పసుపులేటి వెంటే ఉంటామని అన్నారు.

ఇంటి నుండి వెళ్లిపోయిన బ్యాంక్ ఉద్యోగి

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడులోని ఓ బ్యాంకులో పని చేస్తున్న ఫీల్ అసిస్టెంట్ అంబటి మధు (31) ఇంటి నుంచి అదృశ్యం అయ్యాడు. మంగళవారం రాత్రి తను రెంట్ కి తీసుకొని ఉంటున్న ఇంటి నుంచి బయటకు వచ్చిన అతను ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన గురయ్యారు. ఇంట్లో ఉన్న తన పర్సనల్ డైరీ ని కుటుంబ సభ్యులు చూడగా నేను ఇంటి నుంచి వెళ్ళిపోతున్న నాకోసం వెతకవద్దని డైరీ లో అంబటి మధు రాయడంతో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగారు. పని ఒత్తిడి భారంతోనే ఫీల్డ్ అసిస్టెంట్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు అంటూ భార్య నాగమణి ఆరోపించింది. కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక మర్రిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

అయ్యప్ప ఆలయంలో ఘనంగా ఓనం పండుగ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : స్థానిక వేదయపాలెంలో వేంచేసి ఉన్న స్వామి అయ్యప్ప దేవస్థానం నందు కేరళ సాంప్రదాయ ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు స్వామి అయ్యప్ప స్వామి వారికి నవ కలశ నవకాభిషేకం విశేష పుష్పార్చన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఘనంగా జరిగాయి. సందర్భంగా భగవతి సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అయ్యప్ప స్వామి దేవస్థానం అధ్యక్షులు గూడల శేషగిరిరావు కార్యదర్శికత్తుల వెంకటరత్నం, కోశాధికారి గద్దం రత్నయ్య,కేజేశంకర్ కత్తిమోహనరావు, బొగ్గుల మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్దవరం కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయలకు శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలం సిద్దవరం గ్రామం లో ని ఎంపీపీ ఎస్ పాఠశాలలో బుధవారం రాపూరు సిద్దవరం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు ఒక్కరోజు "శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ఇ న్చార్జి పి.హరిప్రసాద్ రెడ్డి, రిసోర్స్ పర్సన్ పఠాన్ అల్లాబక్షు హాజరై ఉపాధ్యాయులకు బోధనలోని మెలకువలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోధన ఉపకరణాలను చక్కగా తయారు చేసి ప్రదర్శించారు.

చెస్ పోటీల్లో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటర్నేషనల్ చెస్ పోటీల్లో అదాని వరల్డ్ స్కూల్ కు చెందిన విద్యార్థి పి మిదిలేష్ చెస్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ బహుమతిని కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో రెండు రోజులు నిర్వహించిన ఇంటర్నేషనల్ చెస్ పోటీల్లో అదాని వరల్డ్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న ఈ విద్యార్థి 1500 పైరేటెడ్ టోర్నమెంట్ పోటీలలో మంచి ప్రతిభ చూపి రెండో బహుమతి సాధించడం జరిగిందని విద్యార్థికి తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ హైదరాబాద్ లో షీల్డ్ తో పాటు తొమ్మిది వేల రూపాయలనగదుబహుమతిని అందించారన్నారు. అదాని వరల్డ్ స్కూల్లో విద్యతోపాటు క్రీడలకుఎంతో ప్రాధాన్యత"ఇస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు.చెస్ లోబహుమతి రావడం పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులుహర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.

కాకర్ల ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని వింజమూర్ మండలం బుక్కాపురం రామాలయం వద్ద కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గ్రామానికి చెందిన 123 మందిని ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం వైద్యులు పరీక్షలు నిర్వహించారు అవసరమైన వారికి రక్త పరీక్షలు ఈసీజీ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు వైద్య శిబిరాన్ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకల సురేష్ వైద్య శిబిరాన్ని సందర్శించి ఆరోగ్యరథం ద్వారా అందుతున్న వైద్య సేవలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మేలుకొని ఉన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సురేష్ కు కృతజ్ఞతలు కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

భవిత కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు

విశాలాంధ్ర - కావలి: శారీరక, మానసిక దివ్యాంగుల భవితకు భరోసా కల్పిస్తామని, అండగా నిలుస్తామని సంకల్పిస్తూ రాఖీలు కట్టాలని ఏపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తుమ్మలపెంట రోడ్ లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో సక్షం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.5 వేల విలువైన ఆటవస్తువులు కేంద్రానికి బహూకరించడంతో పాటు, కేంద్రంలో శిక్షణ పొందుతున్న బాలలకు రాఖీ రక్షలు కట్టి, మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్టీసీ డియం మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారితో సహా దివ్యాంగులు కూడా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని అన్నారు. సక్షం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ 12 రకాల అంగ వైకల్యం కలిగిన దేశంలోని మూడు కోట్ల మంది దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి సక్షం కృషి చేస్తుందని అన్నారు. సక్షం కావలి శాఖ బాధ్యులు మంగళగిరి వేణుగోపాల్ రావు, నాగమణిలు మాట్లాడుతూ భవిత కేంద్రాలలో శిక్షణ పొందుతున్న బాలలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి లు దినేష్, మోహన్ రెడ్డి, ఇతర రొటేరియన్లు గోపీక్రిష్ణ, సలీం బేగ్, సదరం ఉద్యోగి భాస్కర్ రావు, సక్షం అల్లూరు మండల కన్వీనర్ రమణయ్య, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పండుగ

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాఖి పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలో పలుచోట్ల అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు రాఖీలు కట్టుకొని సంబరాలు బుధవారం జరుపుకున్నారు. ఎంపీపీ గండవరపు సుగుణ మంత్రి నివాసంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డికి కూడా రాఖీ కట్టి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ముత్తుకూరు మండలం లో కోర్టు, ధర్మ విద్యుత్ ప్రాజెక్టు లు ఇతర పరిశ్రమలు ఉండడంతో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన హిందీకార్మికులు, ఉద్యోగులు పరిశ్రమలలో పనిచేస్తున్న మన వారందరూ తమ చెల్లెమ్మల నుండి రాఖీలు కట్టించుకుని స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ - ఇది చంద్రబాబు గ్యారెంటీ : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈనెల 26 వ తేదీనమంగళగిరి రాష్ట్ర కార్యాలయంలోజాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులునారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "భవిష్యత్తు గ్యారెంటీ - ఇది చంద్రబాబు గ్యారెంటీ " కార్యక్రమం నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ సమావేశాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమం మన నియోజకవర్గం పరిధిలోని క్లస్టర్ యూనిట్,బూత్ ఇంచార్జీలు, మండల మహిళా కమిటీ సభ్యులు,ప్రతి వక్కరు తమ వంతుగా కార్యక్రమం నిర్వహించాలని చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోమ్మి సురేంద్ర, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమ నాయుడు, నియోజకవర్గ పరిశీలకులు దావా పెంచాల రావు,మండలపార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి,పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు మేదరమెట్ల కోదండరామ నాయుడు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇంచార్జీలు, నియోజకవర్గం మండలాల మహిళాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి:కృష్ణపట్నం పోర్టు సిఈఓ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: మహిళల అభ్యున్నతికి అదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని పోర్ట్ సీఈఓ జి జె రావు వెల్లడించారు మంగళవారం అదాని కృష్ణపట్నం పోర్ట్ లో ఎంప్లాయ్ వాలంటరీ ప్రోగ్రాం లో భాగంగా పోర్టు ప్రభావిత గ్రామాల్లోని న 101 మంది నిరుపేద మహిళలను గుర్తించి వారికి ఉచితంగా వంట సామాగ్రిలను సీఈఓ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈసందర్భంగా సిఈఓ మాట్లాడుతూ పోర్టు ఉద్యోగులుస్వచ్చందంగా వారి స్వంత నిధులతోనిరుపేదమహిళలకుసాయం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే అదాని కృష్ణపట్నం పోర్టు మహిళలకు వారు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.పోర్ట్ ప్రభావిత గ్రామాల మహిళా ఆర్థికాభివృద్ధికి అదాని ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన వివరించారు. అలాగే గతంలో అదాని విద్యామందిర్ లో10తరగతి వరకు విద్యను అభ్యసించి ఫౌండేషన్ సహాయ సహకారాలుతో ఇంటర్ పూర్తి చేసి ఇటీవల మెడిసిన్ సీటు సాధించిన ఆర్అండ్ ఆర్ కాలనీ కిచెందిన కె వినీతను సీఈఓ ప్రత్యేకంగా అభినందిం సత్కరించారు. అదాని విద్యా మందిర్ ,అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ప్రోత్సాహాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిఓఓ సంజయ్ కొత్త అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ , కార్పొరేట్ అఫైర్స్ హెడ్ గంటా వేణుగోపాల్, రాజేష్ రంజన్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వివిధ విభాగాల హెచ్ డిలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీజిల్లాఅధ్యక్షులురాజ్యసభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కావలి నియోజకవర్గం దగదర్తికి చెందిన శివరామమ్మ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.17 లక్షల 50 వేల నిధులు మంజూరు చేయించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో సదరు కుటుంబానికి నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు.వివరాల మేరకు.దగదర్తికి చెందినయామాల శివరామమ్మ కుమార్తె రక్షిత లివర్ సమస్యతో గత కొన్ని నెలలుగా బాధపడుతోంది. వైద్యం కోసం ఇప్పటికే చాలా ఖర్చు చేశారు. స్నేహితుల ద్వారా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రెండు రోజుల క్రితం నెల్లూరులోని ఆయన నివాసంలో కలిసి సమస్యను వివరించారు. బాలిక ఆరోగ్య స్థితిపై చలించిపోయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లివర్ టాన్స్‌ప్లాంటేషన్‌కు అయ్యే ఖర్చును సీఎం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆపరేషన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 17 లక్షల 50 వేల రూపాయలను విడుదల చేయించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా బాలిక తల్లి శివరామమ్మ మాట్లాడారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేసిన సహాయాన్ని తాము జీవితంలో మర్చిపోలేమన్నారు. పాప ప్రాణాన్ని కాపాడిన సీఎంకి జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. మా సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్, హరనాథపురం లోని శివాలయంలోనారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తికావాలని పూజలు నిర్వహించిన నెల్లూరు రూరల్ మహిళా నాయకురాళ్లు. రాఖీ పండుగ సందర్భంగా నెల్లూరు రూరల్ టీడీపీమహిళా నాయకురాళ్లు రాఖీలకుపూజలు చేసి,నారాలోకేష్ పాదయాత్రవద్దకు రాఖీలను పంపించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పై కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటరీ టీడీపీ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిసాబీరా?న్ సుధాకర్ రెడ్డి,ఉప్పాలవెంకటేశ్వరులు,నాగరాజు ,శివ కుమార్, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు భూ లక్ష్మి, నెల్లూరు రూరల్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు వనజా రెడ్డి, చేజర్ల కవిత, పట్నం అరుణ, అల్లం లక్ష్మి, శాంతి, బుజమ్మ, విజయలక్ష్మి, కోటేశ్వరి, పద్మావతి, కరీమా, సుభాని, పర్వీన్, బుజ్జి, మొబీనా, పద్మావతి, నెల్లూరు బుజ్జమ్మ, సుగుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోనుపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం లోని గోనుపల్లి ఉ న్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగిందని ప్రధానోపా ధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ తెలియజెసారు. జరిగి న కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాపూరు మండల వ్యవసాయ సలహ మండలి చెర్మన్ పెంచల కోన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి పాల్గొన్నా రు.ప్రధానోపాధ్యాయులు ఆచా ర్య నాగేంద్ర కుమార్ తో కలిసి గిడుగు వెంకట రామ్మూర్తి గారి 160వ జన్మదిన సందర్భంగా, ప్రభుత్వం తెలుగు భాష ధినో త్సవం జరుపుతున్న వేళ ఆయ న చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులు అర్పించడం జరిగిం ది. పై కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్.హెప్సిబా, డిజి టల్ అసిస్టెంట్ రవి, మహిళా సరంక్షుకురాలు యామిని మరి యు ఉపాధ్యాయులు శేషగిరి రావు విజయలక్ష్మి, పరంధామయ్య దేవి, భాగ్యలక్ష్మి ఐవిఆర్, బివిఆ ర్ మరియు ఎండిఎంశంకరమ్మ, ఆయా ఆదిలక్ష్మి, శ్రీహరిఎన్ బ్లూ ఎం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి.వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆచార్య నాగేంద్ర కుమార్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, తెలియజెసారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ :వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పలేటివారిపాలెం: అన్నా చెల్లెల అనుబంధానికి, ప్రేమకు, ప్రతీక రక్షాబంధన్ అని మండలమీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి మండల జేసిఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు అన్నారు.సృష్టికి మూలమైన మహిళల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, రక్షాబంధన్ సందర్భంగా ముందుగా మండలంలోని మహిళా సోదరీమణులందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం గొప్ప సంప్రదాయం అని అన్నారు. ఇది అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముళ్లు జరుపుకునే మహత్తరమైన ఆత్మీయ పండుగని,రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని,ప్రజలలో సహోదరతత్వాన్ని మరింత పెంచుతుందని ఆకాక్షించారు. కుటుంబాల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు ఉండడం సహజం. అయినా సరే ప్రతి సోదరీ ఇంటికి అన్న వెళ్లి రాఖీ కట్టించుకుని సోదరిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపుతారని అన్నారు.

అన్నాచెల్లెళ్ల ప్రేమకు, అక్క తమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్

జేసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర రెడ్డి

విశాలాంధ్ర- వరికుంటపాడు: అన్నా చెల్లెల అనుబంధానికి, ప్రేమకు, ప్రతీక రక్షాబంధన్ అని వరికుంటపాడు మండల జేసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా మండలంలోని మహిళా సోదరీమణులందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. కుటుంబాల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు ఉండడం సహజం. అయినా సరే ప్రతి సోదరీ ఇంటికి అన్న వెళ్లి రాఖీ కట్టించుకుని సోదరిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపాలని అన్నారు.

క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయి: మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు , మానసిక వికాసానికి దోహదం చేస్తాయని, అందువల్ల విద్యార్థులు కేవలం చదువే కాదుక్రీడల పట్ల కూడా ఆసక్తికనబరచాలని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు.నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సింహపురి క్రీడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా ప్రతిభా పురస్కారాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో క్రీడల పట్ల దశాబ్దాలుగా వివక్ష కొనసాగుతుందని, ఆ వివక్షను వీడనాడి క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుండేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు.క్రీడల వల్ల మానసిక వికాసంతోపాటు, క్రమశిక్షణ, సమష్టిగా పనిచేయడం వంటిగొప్ప లక్షణాలు అలవాడుతాయన్నారు. చదువుకు వయసుకు సంబంధంలేదని, జీవితాంతం ఆటలు ఆడితే శరీరందృఢంగా ఉంటుందన్నారు. మెరుగైన క్రీడా సమాజం రావాలని ప్రభుత్వం క్రీడాపాలసీ తయారు చేస్తుందని, స్పోర్ట్స్ కోటా లో అడ్మిషన్స్, ఉద్యోగాలలో కోటా పెంచే అంశం పై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. క్రీడల ప్రోత్సాహకానికి ప్రభుత్వం మరింత సమర్థ వంతమైన చర్యలు తీసు కుంటున్నదని, అక్టోబర్ 2 నుండి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రకు శ్రీకారం చుడుతున్నారన్నారు. 15 సంవత్సరాల పిల్లలు 5 రకాల గేమ్స్ లో పాల్గొనవచ్చన్నారు. సీఎం విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, క్రీడలకు అంతేప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తొలుత జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫిజికల్ డైరక్టర్ రవీంద్రమ్మకు క్రీడా గురువు అవార్డ్ , సీనియర్ వేంకటేశ్వర్లుకు క్రీడా రత్నం అవార్డ్ అందజేశారు. వివిధ క్రీడలలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో సింహపురి స్పోర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద పిల్లలను దృష్టిలో పెట్టుకొని ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు.గత 13 సంవత్సరాలలో వేలాదిమందికి, పురస్కారాలు అందించామన్నారు. ఈ కార్య క్రమం లో విజయా డెయిరీ చైర్ మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పరమేశ్వర రెడ్డి, సెట్నాల్ సీఈవో నాగరాజు కుమారి, చీఫ్ కోచ్ ఎతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

99వేలు దాటిన గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: కోవూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం పాదయాత్ర బుధవారంతో 99 వేలు పూర్తి చేసుకున్నట్లు కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆయన నగర పంచాయతీలోని పంచేడ గ్రామంలో ప్రతి గడపకు తిరిగి ప్రజలకు అందిన సంక్షేమానికి సంబంధించి పత్రాలు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అవసరమైన వారికి తన తండ్రి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామాల సచివాలయాల్లో ఇప్పటివరకు 25,700 పైగా గడపగడపకు తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించడం ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. బుచ్చిరెడ్డిపాలెం రూరల్ పరిధిలోని 13 సచివాలయాల్లో 13 వేలకు పైగా గడపలు తిరగడం జరిగిందన్నారు. నగర పంచాయతీలోని 10 సచివాలయాల పరిధిలో 12726 గడపలు తిరగడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంచాడు సచివాలయానికి 20 లక్షల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు అందజేశారు అన్నారు. నాలుగు కోట్ల అరవై లక్షల రూపాయలు బుచ్చి నగర పంచాయతీలు అందజేయడం జరిగిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సహకరించిన నాయకులు అధికారులు వాలంటరీలు ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో మేనిఫెస్టోలో చేర్చిన విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్టీ వర్గ కుల మత బేధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గడపగడపకు పంపించిన చరిత్ర లేదన్నారు. ఆ ఘనత చరిత్ర ముఖ్యమంత్రి జగన్ కే చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా ప్రజలు భారీ మెజారిటీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఆనందంగా ఉన్నారన్నారు. గడపగడపకు వెళ్ళినప్పుడు అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని తల్లిదండ్రులు కోల్పోయిన బిడ్డలను చూసి మనసు చలించిపోయిందని ఆవేదన చెందారు. తన తండ్రి ట్రస్టు ద్వారా వారికి సాయపడాలన్న ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. అవసరమైన వారికి ట్రై సైకిల్లు, అందించడం జరిగిందన్నారు.జనవరి నుండి పెన్షన్ 3000 రూపాయలు చేసి అందించనున్నామన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం మంచి చేస్తున్న ప్రభుత్వం మీద ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు గురుంచి ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్ల రూపాయలు ఇప్పటివరకు సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. తనను ముందుండి నడిపిస్తున్న నాయకులు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 1న కామాక్షమ్మ సన్నిధిలో ఆశీర్వచనం తీసుకొని గడపగడపకు మన ప్రభుత్వాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతూ హారతులు ఇస్తున్నారు అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు ప్రభుత్వం ద్వారా తమకు అందిన లబ్ధికి ఎంతో సంతోషపడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సురా శ్రీనివాసులు రెడ్డి సురా ప్రదీప మోర్ల సుప్రజ మోర్ల మురళి జొన్నవాడ దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, నల్లపురెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి , టంగుటూరు మల్లికార్జునెడ్డి యానాద్ రెడ్డి అందే ప్రత్యూష అనంతమ్మ సర్పంచ్ వెంకటరమణారెడ్డి యానాది రెడ్డి తదితరులు ఉన్నారు.

మా ప్రాణాలను కాపాడండి సారూ

అధికారులను వేడుకుంటున్న బాలాజీరావుపేట ఎస్సీ కాలనీ వాసులు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం బాలాజీ రావు పేట గ్రామస్తులు సోమశిల ,కండలేరు వరద కాలువ విస్తరణ (తెలుగు గంగ కాలువ)పనులను బుధవారం అడ్డుకున్నారు, గ్రామ సమీపంలోనీ ఎస్సీ కాలనీ దగ్గరలో తెలుగుగంగ కాలువ పనులలో భాగంగా గత ఏడాది బ్లాస్టింగ్ పనులను చేపట్టిన సమయంలో బ్లాస్టింగ్ సమయంలో బ్లాస్టింగ్ రాళ్ళు ఎగసిపడి సమీపంలోని కాలనీ లో పడటంతో కొన్ని ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి, కొంత మంది కి గాయాలు అవ్వడంతో, కాలనీ వాసులు పనులను అడ్డుకొని ఆందోళన దిగారు, దీంతో మండల అధికారులు ఆ సమయంలో కాలనీ వాసులతో చర్చించి పనులను నిలిపేసారు, ప్రస్తుతం కాంట్రాక్ట్ కంపెనీ వాళ్ళు కాలనీ వాసులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం తో కాలనీ వాసులు పనులను మరో సారి అడ్డుకొని పనులని ఆపి వేశారు , అధికారులు వచ్చి తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని దండం పెట్టి అధికారులను వేడుకుంటున్నారు. మా సమస్యలను పరిష్కరించే వరకు పనులను జరగనివ్వమని తెలిపారు, కాలువ నిర్మాణంలో బ్లాస్టింగ్ పనులు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని ఈ కారణంగా అక్కడి రాళ్ళు ఎగసి ఎ కాలువ దగ్గర నివాసం ఉంటున్న గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.బ్లాస్టింగ్ పనులు అధికారుల పర్యవేక్షణలో నింబందలనల లోపడి చేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

ఎంఆర్పిఎస్ నూతన కమిటీ నియామకం

విశాలాంధ్ర - కొండాపురం: మండలంలోని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ద్వారా జరిగింది జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ఎస్ వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ కమిటీ వివరాలను ఆయన ఈ సందర్భంగా తెలిపారు మండల నూతన కన్వీనర్‌గా గోసాల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అని తెలిపారు అలాగే మండల అధికార ప్రతినిధిగా మంద దేవిడ్ కో కన్వీనర్ గా కె మహేష్ జి రాజేష్ ప్రధాన కార్యదర్శిగా రోడ్డ జకరయ్యను తెలిపారు. మొత్తం 19 పంచాయితీలను మాదిగలతో సమావేశం నిర్వహించి వీరిని ఎందుకు చేసినట్లు తెలిపారు రాబోయే కాలంలో ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ద్వారా గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేసి ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు ఎలా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దళిత ఇటీవల కాలంలో మరణించిన మాజీ మండల కన్వీనర్ గోశల కోటేశ్వరరావు బంక ఆనందరావు మాదిగలకు సంతాపం తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకులు గోసిపాపల వెంకటేశ్వర్లు మాదిగ జిల్లా మహజన సోషలిస్ట పార్టీ మండల కన్వీనర్ అంబేద్కర్ మాదిగ మండల సీనియర్ నాయకులు ఆశీర్వాదం పదా చిన్న మాజీ మండల్ కన్వీనర్ జడ ఫిలిప్ బందారు చంద్ర రవి దొడ్డ ప్రేమ్ కుమార్ ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా విద్యా గణపతి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని కచ్చేరిమిట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ ప్రాంగణం నందు శ్రీ విద్యా గణపతి దేవస్థానం ను నూతనంగా నిర్మించి బుధవారం విగ్రహ ప్రతిష్ట చేశారు. స్వామి వారికి పాలు, తేనె, పెరుగు తో అభిషేకం నిర్వహించారు. అనంతరం కుంబాభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం అన్నవరం సత్యనారాయణ, తిరువీధి బ్రహ్మయ్య, తిరువీధి ప్రసాద్, అన్నవరం వెంకట హనుమకుమార్, పి.ఎల్.కాంతారావు, నరహరి హరిబాబు, ఆవులమంద శ్రీనివాసరావు, సురేష్, రామకృష్ణ, రూపేష్, మధు, ఆలయ అర్చకులు శేషాచార్యులు, వేద పండితులు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చివరిగా తిరువీధి ప్రసాద్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆచారాలను, సంస్కృతిని నాశనం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం

విశాలాంధ్ర - కావలి: మన పూర్వీకులు మనకు ఇచ్చిన వారసత్వ సంపదను, ఆచారాలను, సంస్కృతిని ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేసే ప్రయత్నం చేస్తుందని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం మండిపడ్డాడు. బుధవారం బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో హిందూ దేవాలయాల పాలకమండలిలో అన్యమతస్తులను, నిందితులను నియమించడాన్ని నిరసిస్తూ బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని శ్రీ కలుగోళ శాంభవి దేవి అమ్మవారి దేవస్థానం వద్ద మూడో రోజు మన దేవాలయం మన హక్కు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం మాట్లాడుతూ టీటీడీ దేవస్థానం నందు అన్యమతస్తులను, నిందితులను పాలక మండలిలో నియమించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపుమేరకు గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవస్థానాలలో సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవస్థానాలలో అన్యమతస్తులను నియమించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత గవర్నర్ ని కలిసి రాష్ట్రంలో జరిగే హిందూ వ్యతిరేక కార్యక్రమాల గురించి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కూరాకుల సవింద్రా, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు కామినేని ఉదయ లక్ష్మి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తుమాటి తిరుపతి స్వామి, ఎస్సీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు కటకం మనోజ్ కుమార్, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న పిల్లలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుధవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. నెల్లూరు కు చెందిన వై.రాజేష్ కుమార్ రెడ్డి - గీతా దంపతుల కుమార్తె పూజ్య శ్రీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి పూజ్యశ్రీ రెడ్డికి సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర- నెల్లూరుసిటీ: భూమి కొనుగోలు విషయంలో తమకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని ధనలక్ష్మి పురానికి చెందిన మూలే బాలకృష్ణారెడ్డి కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు రూరల్ మండలంలోని గుండ్లపాలెం గ్రామంలో తాము గతంలో నాలుగు ఎకరాల 93 సెంట్లు భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. ఆ భూమి వ్యవసాయేతర భూమిగా మార్పు చేయించి, తమకు గత భూ యజమానులు అమ్మేరని తెలిపారు. తొలతగా అడ్వాన్స్ చెల్లించి విక్రయ అగ్రిమెంటు పొందామని తెలిపారు. అనంతరం పూర్తిగా నగదును భూ యజమానికి చెల్లించామని తెలిపారు. అయినప్పటికీ అగ్రిమెంట్ ప్రకారం రాయించుకున్న భూమి కన్నా తక్కువగా తమకు రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. తాము కొనుగోలు చేసిన భూమిలో సుమారు 140 అంకనముల స్థలమును, తమకు రిజిస్ట్రేషన్ చేయలేదని తెలిపారు. 140 అంకనముల స్థలములో 60 కంకణాల స్థలము వాళ్ళ సొంత వారి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తమకు తెలిసిందని అన్నారు. ఈ విషయమై సంబంధిత రూరల్ పోలీస్ స్టేషన్లో తాము ఫిర్యాదు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకొన్నారు.

ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై శిక్షణ

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి బ్రాహ్మణకాక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం బుధవారం నిర్వహించారు. పాఠ్యాంశాలు, 2024 సంవత్సరంలో పరీక్షా పత్రాలపై అవగాహన కల్పించారు. తెలుగు, గణితం సబ్జెక్టుల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ చైర్మన్లు వై. కొండారెడ్డి,పి.రమేష్ సిఆర్‌పీలు రవిచంద్ర, శ్రీనివాసులు, కొండయ్యలు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 12/2 చింతారెడ్డి పాలెం, 12/3 వావిలేటి పాడు వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్వెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయం పరిధిలో నిర్దేశించిన కార్యక్రమాల్లో ఏలాంటి పెండింగులు ఉంచరాదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. సచివాలయాలలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్‌డిజి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, మండల ఎడ్యుకేషన్ అధికారి మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

టిఆర్ఆం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు విద్యార్థికి బంగారు పతకం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు లో 2015-18 విద్యా సంవత్సరంలో బిఎ (%ఎఇబ్రూ%) చదివినటువంటి విద్యార్థి గొట్టాల పవన్ యాదవ్ కు 29వ తారీఖున ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరులో జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో బంగారు పతకం అందించడం జరిగింది. విశ్వవిద్యాలయ పరిధిలో ఆ గ్రూపులో మొదటి స్థానం సాధించినందుకు పవన్ కు ఈ బంగారు పతకం లభించింది. పవన్ యాదవ్ ఉలవపాడు మండలం, ఎల్.రాజుపాలెం గ్రామానికి చెందినవారు. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలోనూ ముందంజలో ఉంటారని, కళాశాల బోధనలోనే ఆ విధమైన అంతర్గత మెలకువలు నేర్పే కుశలత ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ గారు ఈ సందర్భంగా తెలియజేశారు. పవన్ అభినందించిన ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం తమ కళాశాలలో గడిచిన ఏడెనిమిది సంవత్సరాల్లో అనేకమంది విద్యార్థులు అఖిలభారత స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మరియు విశ్వవిద్యాలయ స్థాయిలో అనేక ర్యాంకులు సాధించారని తెలియజేశారు. ఈ ర్యాంకులు తమ బాధ్యతను మరింతగా పెంచుతున్నాయని, రాబోయే కాలంలో మరింత మెరుగైన తర్ఫీదుని అందించి విద్యార్థినీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళాశాల మరియు అధ్యాపక బృందం ప్రయత్నిస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియ జేశారు. కందుకూరు మరియు పరిసర గ్రామాల విద్యార్థిని విద్యార్థులు ఈ కళాశాలలో చేరి,లభిస్తున్న మెరుగైన విద్యా సౌకర్యాలను అందుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

శ్రీ అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాట్లకై ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిధర రెడ్డి డిఎస్పీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో వచ్చేనెల 7న జరగనున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి డిఎస్పి రామచంద్ర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు సుమారు 20వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నదాన కార్యక్రమంతో పాటు తాగునీరు ఇతర వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. డిఎస్పీ మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి అమ్మవారి కార్యక్రమం విజయవంతానికి తమ వంతు కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలోకందుకూరు గుడ్లూరు సిఐ కందుకూరు ఎస్సైలు పాలకమండలి సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు తలపునేని వెంకటేశ్వర్లు వెంకటరెడ్డి మాదాల మాల్యాద్రి వేణుగోపాల్ రెడ్డి ఆవుల మాధవరావు మంచిరాజు మురళీమోహన్ కొడాలి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు